# 'కోట్ల-కెయి'లకు 'డోన్'లో 'షాక్'

**(మొదటి పేజీ తరువాయి)** 'కోట్ల-కెయి'ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 'గ్రాండ్ వెల్‌కం' కార్యక్రమం చేపట్టిన 24గంటల్లోపే అదేపార్టీకి చెందిన టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి వారి ఆనందంపై నీళ్లు చల్లారు. అశేషంగా తరలివచ్చిన వేలాదిమంది జనసందోహంమధ్య పెద్దపెట్టున నినాదాలు చేస్తుండగా పట్టణంలోని పాతబస్టాండ్ కూడలిలో రోడ్‌షోగా వస్తూ టాప్‌లేని వాహనంపైనుంచి ఒక్కసారిగా ఉద్వేగ, ఉక్రోషానికి లోనైన దర్మారం తొడగొట్టి మీసం మెలేయడం 'కోట్ల-కెయి'ల నిర్ణయంపై ధిక్కారాన్ని ప్రదర్శించినట్లైంది. కోట్ల-కెయిలకు డోన్ అడ్డాగా ఉంటుందన్న వారి ప్రకటనలను దర్మారం బహిరంగంగా తిప్పికొట్టారు. ఎక్కడివారికో డోన్ అడ్డా అయితే డోన్‌లో పుట్టిన రైతుబిడ్డలు ఏం కావాలని ప్రశ్నిస్తూ తరలివచ్చిన వేలాదిమందితో 'ఇది సుబ్బారెడ్డి అడ్డా' అంటూ నినదింపచేసారు. డోన్ టిడిపి టిక్కెట్ విషయంలో పార్టీ అధినేత చంద్రబాబు పునరాలోచన చేయాలంటూ అల్టిమేటం జారీచేసారు. సర్వేరిపోర్టులు మారిపోయాయన్న సంకేతాలున్నాయంటూ రెండు సార్లు మాట ఇచ్చిన అధినేతకు ఒక్కసారి మాటతప్పడం తప్పేమీ కాదని సూచించారు. ఏదేమైనా టిక్కెట్ ఇచ్చినా...ఇవ్వకున్నా ఎన్నికల క్షేత్రంలో పోటీకి సిద్ధమంటూ మద్దతుదారుల నినాదాలమధ్య చివరిగా దర్మారం ప్రకటించడం సంచలనం రేపింది. కోట్ల-కెయిల ఆంగీకారంతోనే చంద్రబాబు ఇన్‌చార్జిగా తనను నియమించారని ఇప్పుడు కోసిన గడ్డిగా తాళ్లు పరిచేలా భూస్వామ్య జమిందార్లు ఒక రైతుబిడ్డకు అవకాశం వస్తే జీర్ణించుకోలేక ఇద్దరం ఏకమైనామంటూ పక్క నియోజకవర్గాలనుంచి జనాలను రప్పించి బలప్రదర్శన చేసుకుని దిగజారిపోయారంటూ విమర్శలను సంధించారు. తనకోసం వచ్చిన వారిలో బయటివారు ఎవరైనా ఉన్నారా అంటూ బహిరంగంగా వ్యంగ్యాస్త్రాలను సంధిస్తూ ప్రశ్నించారు. ముందుగా నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని ప్రతిగ్రామంనుంచి ప్రత్యేక వాహనాల్లో వేలాదిగా జనం దర్మారం స్వగృహానికి చేరుకుని అక్కడినుంచి రోడ్‌షో చేపట్టారు. టాప్‌లేని వాహనంపైనుంచి ప్రజలకు అభివాదం చేస్తూ టిడిపి కార్యాలయం వరకు సాగింది. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు సిఎం శ్రీనివాసులు ఆధ్యక్షతన కార్యకర్తల అభిప్రాయంతో సభను నిర్వహించి సుబ్బారెడ్డి అంతిమంగా వారి అభిప్రాయం మేరకు నిర్ణయాన్ని ప్రకటించారు.

రైతుబిడ్డపై ఏమంత ఈర్ష్య...మీరే ఎప్పుడూ ఉండాలా....

సభలో దర్మారం మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను వదిలేసి నియోజకవర్గంతో సంబందంలేదని కెయి కుటుంబం వదిలేసి వెల్తే... కోట్ల కుటుంబం అప్పటికే డోన్‌కు దూరమైతే ... దిక్కులేని పరిస్థితుల్లో టిడిపిని డోన్‌లో బ్రతికించుకోడానికి చంద్రబాబు రెండు కుటుంబాల అంగీకారంతోనే స్వయంగా సంప్రదింపులు జరిపి తనకు ఇన్‌చార్జిగా నియమించారన్నారు. ఇన్‌చార్జి ప్రకటన జారీ అయిన మరుక్షణం కోట్ల కెయి కుటుంబసభ్యులందరిరీ కలిసి వారి ఆశీర్వాదాలను తీసుకున్న తర్వాతనే డోన్ నియోజకవర్గంలోకి అడుగుపెట్టానని వివరించారు. ఆరోజునుంచి ఈరోజువరకు రెండు కుటుంబాల ఆవీర్వాదాలు, చంద్రబాబు ఆదేశాలతోనే రాత్రింపగళ్లు పార్టీ కోసం పనిచేస్తూ కార్యకర్తలకు అండగా వుంటూ ఒక ధైర్యాన్నిస్తూ పార్టీని బ్రతికించి ఈరోజు ఫలాలు అందుకుంటాడేమేనన్న అక్కసుతో ఇద్దరూ ఒక్కటై కక్ష కడుతున్నారే కొంచెమైనా సిగ్గుండాలన్నారు. నేనేమైనా ఇన్‌చార్జి కావాలని అడిగానాయని మీరే పిలిపించి మీరే ఇప్పించి అంతా చేసాక ఒక సామాన్యుడైన రైతుబిడ్డ ఎక్కడ ఎదిగిపోతాడోనని మల్లగుల్లాలు పడి ఇప్పుడు తగదునమ్మానంటూ కోసిన గడ్డికి తాళ్లు పరిచినట్లు వస్తున్నారే దీన్ని ఏమంటారని ప్రశ్నించారు.

**బహిరంగంగా ఇద్దరి పెళ్లి జరిగింది...**
**ఏం చూసేందుకు రావాలంటూ విసుర్లు...**

ఇన్‌చార్జిగా ప్రకటించాక వారి అనుమతితోనే డోన్‌లో అడుగుపెట్టానే ఆ విశ్వాసాన్నికూడా విస్మరించి మూడు సంవత్సరాలు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న కాపాలాదారుడికి కనీసం మాటమాత్రం కూడా చెప్పకుండా ఇద్దరూ కలసి బహిరంగంగా వెల్‌కం చెప్పుకున్నారే దేన్ని ఏమంటారని ప్రశ్నించారు. అంతా జరిగాక ఇప్పుడు సంప్రదింపులు అంటూ దేనికోసం బహిరంగంగా ఒకే వేదికపై పెళ్లి చేసుకున్నాక ఏమి చూడ్డానికి రావాలని ఆయన వ్యంగ్యంగా విమర్శనాస్త్రాలను సందించారు.

**సర్వేలు మారాయేమో... చంద్రబాబు పునరాలోచించాలి:** సర్వే రిపోర్టులు మారిపోయాయన్న అనుమానం తమకుందని అందుకే తమ అభ్యర్థిత్వంపట్ల అధినేత చంద్రబాబు పునరాలోచన చేయాలని కోరుతున్నామన్నారు. కోడిని జవచేసేప్పుడుకూడా ముల్లా మంత్రాలు చదువుతాడని అంటే పాపం తనకంటకూడదని అయితే కనీసం ఇచ్చేప్పుడు ఆవిదంగా కూడా కాకుండా మాట మాత్రం లేకుండా తన గొంతుకోశారన్నారు. ఇచ్చినవాళ్లు చెప్పలేదు...తీసుకున్న వాళ్లు అడగలేదని ఈ పరిస్థితిలో తన భవిష్యత్‌ను మీరే నిర్ణయాంచాలంటూ కార్యకర్తలను కోరారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం ఒక్కచాన్స్ చంద్రబాబుకు ఇద్దామని రెండు సార్లు మాటిచ్చిన తప్పిన బాబుకు ఒక్కసారి మాటను వెనక్కి తీసుకోవడం తప్పేమీ కాదని అన్నారు. ఏది ఏమైనప్పటికి టిక్కెట్ ఇచ్చినా ఇవ్వకున్నా ఎన్నికల క్షేత్రంలో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్దమంటూ వేలాదిమంది కార్యకర్తల నినాదాలమధ్య దర్మారం ప్రకటించారు.

**కార్యకర్తల గొంతులుకోయడం... అడ్డా అనడం...సుజాతమ్మపై సెటైర్లు:**మాజీ ఎంఎల్‌ఏ కోట్ల సుజాతమ్మ చేసిన 'కెయి-కోట్ల'కు డోన్ అడ్డ ప్రకటనపై దర్మారం సెటైర్లు వేసారు. డోన్ అడ్డా అయితే పదేళ్లు నీ వెంట నడుస్తూ వారికోసమే నీవు పనిచేస్తూ ఉన్నావ్ కాదా అలూరు నీ గడ్డకాదాయని ప్రశ్నించారు. భర్త కోసం నియోజకవర్గాలను మారుస్తూ నిట్టనిలువునా కార్యకర్తల గొంతులుకోస్తూ అడ్డా అని చెప్పుకునేందుకు కొంచెమైనా ఉండాలని చెప్పారు. మొన్నటికి మొన్న ఎక్కడోపోయి ఎందుకు చేస్తానంటూ ఆలూరు నాది అని పలికుతూ ఇప్పుడు మాత్రం డోన్ గడ్డ అనేందుకు నోరె ఎలా పెకులుతుందని ప్రశ్నించారు. రాజకీయం అంటూ ఎప్పుడూ ఒకే మాట ఉండాలని డోన్ అడ్డయని ఇదేమాట ఆలూరుకు పోయి కూడా చెప్పాలని ఆమెకు సూచించారు. ఎవరికోసం ఎవరిని ఫణంగా పెడ్తారని ప్రజలు అమాయకులు కాదని అంటూ అంతిమనిర్ణేతలు ఎందుకు మిమ్మలిన పోటీచేయిస్తున్నారో తెలుసుకులేని అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళిక్రిష్ణగౌడ్, బిసి నంద్యాల జిల్లా అద్యక్షులు బెస్త మల్లికార్జున, ఎస్సీ సెల్ అధికార రాష్ట్ర ప్రతినిది గంధం శ్రీను, జిల్లా టిడిపి కార్యదర్శి గొవిందు, పట్టణ సమన్వయ కమిటీ ఛూర్మన్ ఆలా మల్లికార్జునరెడ్డి, అద్వకేట్ మధుసూదన్‌గడ్, లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్, బేతంచెర్ల మండల టిడిపి ఛైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పార్టీ నాయకులు పెద్దపూదెళ్ల ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అంకిరెడ్డి, బేతంచెర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలిహైదరి, ఎల్ఐసి శ్రీరాములు, మెట్టుపల్లి సుదర్శన్, ప్యాపిలి సుంకయ్య, దానం మధు, కౌన్సిలర్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ముస్లిం మైనార్టీ మహాగర్జన

**(మొదటి పేజీ తరువాయి)** మైనార్టీ మహిళల కోసం ప్రత్యేకంగా సహారా ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని దీని ద్వారా నిరుపేదలైన ముస్లిం మైనార్టీల కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సంస్థ ద్వారా ప్రతి రోజు ఇంటి దగ్గర నుండే రోజుకు రూ.500-700ల వరకు సంపాదించుకునే మార్గాలు చూపిస్తామని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ముస్లిం మైనార్టీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారని ఎన్నికల్లో గెలుపొందిన తరువాత మైనార్టీల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని అలాగే ముస్లిం సంస్థలకు కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టకుండా చూస్తామని వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని మీడియా ద్వారా హామీ ఇవ్వాలని ఇలాంటి వారికి ఎమ్మార్పీఎఫ్ మద్దతు ఇస్తుందని మహబూబ్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో రోషన్ ఆలీ, ఎం.ఎం.బాషా, సోయబుద్దీన్ ఖాద్రీ, సయ్యద్‌షా ముర్తుజా ఖాద్రీ, రిటైర్డ్ డీఎస్పీ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి
## అందరు సమిష్టిగా పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి)** శనివారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె తేదేపా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో 11వ వార్డు ఖార్కానా స్కూల్ ఏరియాకు చెందిన కార్పెంటర్లు రఫి, మాబాషా, ఖాజా, సలీం, షేక్ ఖాజాలతోపాటు మరో 20 కుటుంబాలు వైకాపాను వీడి తేదేపాలో చేరారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వారికి స్వయంగా తేదేపా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తేదేపాలో చేరిన వారికి సముచితస్థానం కల్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. తేదేపాలో చేరిన వారు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక బీసీ జనార్దన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని అలాగే బీసీ జనార్దన్‌రెడ్డి నాయకత్వం నచ్చి మరియు తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో మన రా ష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుందని నమ్ముతూ వైకాపాను వీడి తేదేపాలో చేరడం జరిగిందని వారు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ తేదేపా నాయకులు, కార్యకర్తలు, తేదేపా కుటుంబ సభ్యులు బీసీ కుటుంబ అభిమానులందరూ కష్టపడి రానున్న ఎన్నికల్లో తేదేపాకు ఓటువేసి అధికారంలోకి తీసుకురావడంతోపాటు బనగానపల్లెలో తేదేపా జెండాను ఎగురవేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష....జన్మఃత రక్ష..రక్ష..

**దీక్షా ఇరుముడి ఇలా సిద్ధం చేసుకోవాలి:-**శివ దీక్ష అనంతరం మాల విరమణ చేసేందుకు సిద్దమయ్యే శివస్వాములు జ్యోతి ఇరుముడితో వెళ్లాలి.. జ్యోతి ఇరుముడిలో తేనే, నెయ్యి, పంచదార, చందనపు పొడి, విభూతి, కుంకుమ, బియ్యం, కొబ్బరికాయలు, అగరుబత్తులు, బిల్వదళం, రూ.11లతో గురుస్వామి వద్దకు చేరి జ్యోతిర్ముడిని కట్టుకొని ప్రసిద్ద శివక్షేత్రాలను దర్శించి మాల విరమణ చేయాలని ప్రముఖ శివ గురుస్వామి నాగరాజుస్వామి సూచించారు.

**పాదయాత్రలో పాటించాల్సిన నియమాలు:-**శివస్వాములు పాదయాత్రలు చేసేటప్పుడు పాటించాల్సిన విషయాలను ఇలా చెపుతున్నారు..గురుస్వాములు చెపిన నియమాలను పాటించాలి..గురుస్వామి వెంట అందరూ కలసి వెళ్లాలి.. రాత్రి సమయంలో వెళ్లేప్పుడు చేతిలో కర్ర, టార్చిలైటును ఉపయోగించాలి.. కొండలు ఎక్కే సమయంలో పది నిమిషాలకొకసారి విశ్రాంతి తీసుకోవాలి..

మార్గ మధ్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోవాలి..కాళ్ల నొప్పులు, వాపులు, జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురైతే దారిలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉచితంగా అందించే మందులు వాడాలి..తమ వెంట మంచినీటి డబ్బాలను అందుబాటులో ఉంచుకోవాలి..వీటితో పాటు పూర్తి స్థాయిలో పరిపూర్ణమైన వ్యక్తిగా ఉంటూ జాగ్రత్తలు కచ్చితంగా పాటించాలి..

## కైలాసద్వారం వద్ద ఏర్పాట్లు
## పరిశీలించిన ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి02, ప్రభాతవార్త :** శ్రీగిరిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపధ్యాంలో శనివారంనాడు ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు కైలాసద్వారం, బీమునికొలను మెట్ల ప్రారంభ ప్రదేశం మొదలైన ప్రాంతాలను ఆదికారులతో కలసి క్షేత్రాస్థాయిలో పరిశీలించారు. బీఉనికొలను మెట్ల మార్గం వద్ద పాదయాత్రతో వస్తున్న పలువురు భక్తులతో ఈఓ ముఖాముఖిగా సంభాషించారు. ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కాలిబాట మార్గంలో మంచినీటి వసతి, అయా ప్రదేశాలలో శౌచాలయాల ఏర్పాటు భక్తులు కల్పిస్తున్న అన్నదానం మొదలైనవాటి గురించి భక్తులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులందరు కూడా ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ కైలాసద్వారం వద్ద బీమునికొలను మెట్ల మార్గంలో నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతుండాలని ఇంజనీరింగ్ అదికారులకు సూచించారు. అదే విధంగా కైలాసద్వారం మరియు పరిసరాలను, బీమునికొను మొట్ల ప్రారంభ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని పారిశుధ్య విబాగాన్ని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏఈలు రాజేశ్వరరావు, సీతారమేష్, రంగప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్ల సుజాతమ్మకు ఆలూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి



**ఆలూరు, మార్చి 2, ప్రభాతవార్త :** ఆలూరు అసెంబ్లీ టికెట్ ప్రస్తుత టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మకు ఇవ్వాలని ఆ పార్టీ నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎల్లప్ప, ఆలూరు నియోజకవర్గ కురువ సాధికారక కమిటీ కన్వీనర్ కుమారస్వామిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల నుండి కోట్ల సుజాతమ్మ తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్‌గా భాధ్యతలు చేపడుతున్నారన్నారు. బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, నిజం గెలవాలి, జయహో బిసి వంటి కార్యక్రమాలతో ఎల్లప్పుడు నియోజకవర్గ ప్రజలతో, తెదేపా కార్యకర్తలతో భారీఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే జడ్‌పిటిసి ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడాలను ధీటుగా అడ్డుకున్నారని ఆ ఎన్నికల్లో తెదేపా తరుపున నామినేషన్ వేసిన అభ్యర్థులకు ధైర్యంగా వెన్నంటే ఉండి వారిలో మనోధైర్యం నింపుతూ వారి గెలుపుకు కృషి చేశారన్నారు. ఐదేళ్ల నుండి ఇంచార్జ్‌గా భాద్యతలు చేపడుతున్న కోట్ల సుజాతమ్మను కాదని ఇంకొకరికి టికెట్ కేటాయిస్తే పార్టీ నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాల వల్లే గత 25ఏళ్ల నుండి ఆలూరు నియోజకవర్గంలో తెదేపా సత్తా చాటలేకపోయిందన్నారు. ఐదేళ్లుగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా తోడుగా ఉన్న సుజాతమ్మకు ఆలూరు టికెట్ కేటాయిస్తే ఆలూరు గడ్డపై తెదేపా జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సుజాతమ్మకు టికెట్ ఇస్తే బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల మద్దతుతో భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో పల్స్‌పోలీయో కార్యక్రమం

**గోనెగండ్ల మార్చి 2 ప్రభాతవార్త :** భారత్‌ను పోలీయో రహిత దేశంగా తీర్చిదించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గోనెగండ్ల వైద్యురాలు రంగ రవళి అన్నారు. మండలంలోని 28 గ్రామాల్లో పోలీయో చుక్కలు వేసేందుకు గాను 47 కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక పంచాయితీ కార్యాలయాలు, పాఠశాలలో, అంగన్ వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేశారు. మండలంలో 8,870మంది పిల్లలు ఉన్నారని ఆమె తెలిపారు. పిల్లలకు చుక్కలు వేసేందుకు సూపర్ వైజర్లు, ఎఎన్ఎమ్‌లు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు సద్దంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మరో రెండు రోజులు పాటు డోర్ టూ డోర్(సోమవారం, మంగళవారం )ఈ పోలీయో చుక్కలను వేస్తున్నట్లు తెలిపారు. 0-5 ఏళ్లలోపు ఉన్న పిల్లలకు అందరికి పోలీయో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్యసిబ్బంది, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## బనగానపల్లె నూతన సీఐని
## మర్యాదపూర్వకంగా కలిసిన గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్, మార్చి2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఘంటా సుబ్బారావును వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ సీఐ ఘంటా సుబ్బారావుతో తనకు మంచి సే స్నేహసంబంధాలు ఉండేవని గతంలో ఘంటా సుబ్బారావు నందివర్గం ఎస్‌గా పనిచేసే సమయం నుండి మంచి అనుబంధం ఉండేదని ఆయన తెలియజేశారు. అదే విధంగా ఘంటా సుబ్బారావు విధులను నిస్వార్థంగా, అంకితభావంతో నిర్వహిస్తారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాటసాని పుల్లారెడ్డి, దేవనగర్ వైకాపా నాయకులు బాలు, మన్నెం రాంబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 295 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు - ఆర్డీవో

**చాగలమర్రి, మార్చి2, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 295 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జునరెడ్డి తెలిపారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో 2,30,914 మంది ఓటర్లు ఉన్నారని మరో 598 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారన్నారు. సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక నిఘా ఉంచామని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. 14వేల కొత్త ఓటర్ కార్డులను పోస్టల్ ద్వారా పంపిణీ చేస్తున్నమన్నారు. కొత్త ఓటర్ కార్డులకు బార్ కోడ్ ఉంటుందని దొంగ ఓట్లను అరికట్టేందుకు వీలుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో కొత్తగా హోమ్ ఓటింగ్ అమలు చేస్తున్నామని 85 సంవత్సరాలు నిండిన వృద్దులు, అలాగే వికలాంగులు తమ ఇళ్ల వద్దనే ఓటుహక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, పాఠశాల హెచ్ఎం శేషాద్రి తదితరులు ఉన్నారు.

## సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి,
## సంక్షేమ పథకాలు సాధ్యం..!

**హొళగుంద, మార్చి 2, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని ఆలూరు నియోజకవర్గ వైసిపి అబ్జర్వర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, యువ నాయకులు అశోక్‌రెడ్డిలు అన్నారు. వైసిపి అబ్జర్వర్‌గా తెర్నేకల్ సురేంద్రరెడ్డి నియామకం కావడంతో శనివారం మండల వైసిపి నాయకులు ఎల్లార్తి అశోక్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రంగస్వామి, శేషు, శశికాంత్‌లు తెర్నేకల్‌కు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు. జగనన్నను రెండో సిఎంను చేసుకునేందుకు ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. అలాగే గ్రామ గ్రామాన వెళ్లి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని 2024ఎన్నికల్లో వైసిపి అఖండ మెజార్టీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## పోలియోరహిత సమాజాన్ని ఏర్పాటు చేద్దాం

**చాగలమర్రి, మార్చి2, ప్రభాతవార్త:** మన చుట్టు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మండల వైద్యాధికారి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పల్స్ పోలియో పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. పోలియో చుక్కలు వేయించడం పట్ల ఎవరు అశ్రద్ద చూపవద్దని ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, మనోహర్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలోని పెద్దబావి చుట్టూ
## పహరీ ఏర్పాటు-సర్పంచ్ హైమావతి

**గోనెగండ్ల మార్చి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని పెద్ద కట్ట వీధిలో ఉన్న పెద్దబావి చుట్టూ నాపరాతి బండలతో పహారీని ఎర్పాటు చేశారు. గ్రామ ప్రజలు కోరడంతో మేజర్ గ్రామ సర్పంచ్ పి.హైమావతి, చంద్రశేఖర్‌లు బావిచుట్టూ పహరీని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దబావి గత ఎనిమిది నెలల క్రితం 6 సంవత్సరాల బాలుడు ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మళ్లి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని పెద్ద కట్ట వీధికి చెందిన ప్రజలు సర్పంచ్‌ను కోరగా పెద్దబావి చుట్టూ పహరీని ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. అలాగే బావి చుట్టూ ఉన్న రాళ్లను, ముళ్లకంపలను తొలిగించి బావిచుట్టూ బండలను ఏర్పాటు చేశారు. ఈ బావి చుట్టూ పహరీ లేకపోవడంతో చిన్న పిల్లలు, వృద్దులు, రాత్రిపూట తిరగడానికి చాల ఇబ్బందులు ఎదురైయ్యాయిని వారు తెలిపారు. ఆ వీది ప్రజలందరూ గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞాతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పోలకల్ వెంకటేశ్వర్లు, మదీన, మహ్మద్ తార, అల్లబకాష్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## కుందూనది గుట్టలను మాయం చేస్తున్న వైసీపీ నాయకులు

**నంద్యాల, మార్చి 02, ప్రభాతవార్త:** నంద్యాల సమీపంలోని కుందూనది మట్టి గుట్టలను వైసీపీ నాయకులు మాయం చేస్తున్నారని మాజీ మంత్రి తెదేపా అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్ ఆరోపించారు. శనివారం కుందూనది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా తవ్విన మట్టిగుట్టలను నాయకులు తులసిరెడ్డి, ఎన్ఎండీ.ఫిరోజ్, బుగ్గరాముడు తదితరులతో కలిసి ఫరూక్ పరిశీలించారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల-కర్నూలు జాతీయ రహదారి సమీపంలోని కుందూనది ఒడ్డున వైసీపీ నాయకులు అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తుంటే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించిన స్థలాల పక్కనే భారీ ఎత్తున తవ్వకాలు సాగిస్తున్నారని వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్లో పెద్దఎత్తున మట్టిని ప్రొక్లెయిన్‌లతో తవ్వకాలు సాగిస్తూ భూదందాకు పాల్పడుతూ లక్షలాది రూపాయాలు సొమ్ము చేసుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు. పెద్దఎత్తున టిప్పర్లు పెట్టి మట్టిని తరలిస్తుంటే రెవిన్యూ అధికారులు మాత్రం తమ దృష్టికి రాలేదని చెప్పడం చూస్తుంటే ఏదో మతలబు ఉన్నట్లు అర్థమవుతుందని ఇప్పటికైనా మట్టి మాఫియా అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఫరూక్ హెచ్చరించారు. ఫరూక్ వెంట తెదేపా నాయకులు ఎన్ఎండీ.ఫిరోజ్, చింతల సుబ్బరాయుడు, కౌన్సిలరు పిచ్చుక నాగార్జున తదితరులు ఉన్నారు.

## ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో
## చుక్కలు వేయించాలి - డాక్టర్ మోహన్

**పగిడ్యాల, మార్చి 2, ప్రభాతవార్త :** ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలనీ పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రము వైద్యాధికారి డాక్టర్ మోహన్ అన్నారు. శనివారం స్థానిక పగిడ్యాల జెడ్పిపాఠశాల నుండి ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీ పగిడ్యాల బస్టాండు చేరుకుంది. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించండి. వేయించడండి వేయించండి పోలీయో చుక్కలు వేయించండి అంటూ విద్యార్థులు నినాధాలు చేశారు. బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మోహన్ మాట్లాడుతూ 0నుండి ఐదేళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహితసమాజాన్ని నిర్మించేందుకు అందరు సహకరించాలన్నారు. మండలంలో 0నుంచి ఐదేళ్లలోపు పిల్లలను 2816మందిని గుర్తించామనీ వీరికి పోలియో చుక్కలు వేసేందుకు 26 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలువేసేందుకుగాను 104మంది సిబ్బందిని నియమించామన్నారు. అదివారం పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందనీ, పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించుకోనివారికి సోమ, మంళవారాల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు సిబ్బందివేయడం జరుగుతుందనీ కావున పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలనీ అందుకు అరోగ్య సిబ్బందికి సహకరించి పోలియో రహిత సమాజనిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలనీ ప్రాథమిక అర్యోగకేంద్రవైద్యాధికారి డాక్టర్ మోహన్ కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కవిరాజు, ఎంఈఓ సుభాన్, జెడ్పిపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు, సిహెచ్ఓ రామగుర్రప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అరోగ్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.రామాంజనేయులు**

**ఆదోనిలీగల్, మార్చి02, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం యూటీఎఫ్ రాష్ట్రం సంఘం ముద్రించిన ఓట్ ఫర్ ఓపీఎస్ పుస్తకాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మదిరె-3లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ పున:రుద్దరించాలని జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఓట్ ఫర ఓపీఎస్ నినాదంతో దశలవారీ పోరాటంలో భాగంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పున:రుద్దరించే వారికి తమ ఓటు ఉంటుందని తెలియజేశారు. యూటీఎఫ్ రాష్ట్ర సంఘం ముద్రించిన పుస్తకంలో సీపీఎస్ విధానం నేపథ్యం, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిగే నష్టం, సీపీఎస్‌పై ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితిని కేంద్రం యొక్క వైఖరిని ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం తమ ఓటు ఎవరికి వేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.రత్నం, యూటీఎఫ్ నాయకులు పి.రంగనాయకులు, ఎం.వెంకటలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాఉలు అరుణజ్యోతి, ఈరన్నగౌడ్, జక్రియ, పర్వీన్‌బాను, బి.సుధాకర్‌బాబు, కె.రాము, శంకర్‌నాయక్, యన్.టి.ఈరన్న, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు ఎనలేనివి
## - వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్, మార్చి2, ప్రభాతవార్త:** మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరవేస్తున్న వారి సేవలు ఎనలేనివని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి కొనియాడారు. ఈ మేరకు శనివారం పలుకూరు గ్రామంలో 1వ సచివాలయంలో వాలంటీర్ల సమావేశానికి గుండం శేషిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రమంతా సుదీర్ఘ పాదయాత్ర చేసిన అనంతరం పేద ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకుని వారి అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఈ వైకాపా ప్రభుత్వానికి ఓటువేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మనం మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గాన్ని అటు సంక్షేమం ఇటు అభివృద్ధే ధ్యేయంగా నడిపిస్తున్న మన నాయకుడు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి వారికి తెలియజేశారు. కావునా ప్రతి వాలంటీర్ గడప గడపకు తిరుగుతూ ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంత మేర అందాయో వాటి ద్వారా ఎంత లబ్ది చేకూరిందోనని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోనేటి సుమలత, ఎం.ఎల్.ఓ.మధు, సచివాలయ కన్వీనర్ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవితానికి రెండు చుక్కలు పల్స్‌పోలియో

**హొళగుంద, మార్చి 2, ప్రభాతవార్త :** తల్లిదండ్రులు పిల్లల నిండు జీవితానికి రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ న్యూటన్, వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, వైస్ ఎంపిపి భర్త హనుమప్పలు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం జరగబోయే పల్స్‌పోలియో కార్యక్రమంలో 0-5సం॥ల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఆదివారం రోజు పల్స్‌పోలియో చుక్కలు వేయించని వారు ఈ నెల 4,5వ తేదీల్లో తమ ఇంటివద్దకే పోలియో చుక్కలు వేస్తారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఐదేళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొచ్చి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వారు పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**గడివేముల, మార్చి02, ప్రభాతవార్త;** గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 6వ తరగతి ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ సీఎస్ఈ డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఇన్/ ఏపీఎంఎస్ డాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ డాట్ ఇన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక మోడల్ స్కూల్‌లో 5వ తరగతి స్థాయి సిలబస్ ఉంటుందని, తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.75 రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఓసీ, బీసీ అభ్యర్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 30 మార్కులు అర్హత సాధించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక మోడల్ స్కూల్‌ను సంప్రదించాలన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి వారి
## దేవస్థానం నుండి పట్టువస్త్రములు సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి02, పభాతవార్త :** శ్రీశైలమహాక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని రెండవ రోజు శనివారంనాడు శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ద్వారకా తిరుమల వారిచే శ్రీస్వామిఅమ్మువార్లకు పట్టువస్త్రాలను ఆ దేవస్థానం తరుపున ఉపకార్య నిర్వహణాదికారి బాబురావు, ఉపప్రధానార్చకులు కొండూరి జనార్ధనాచార్యులు, పెద్దంటి ఫణికుమార్, సహాయకార్యనిర్వహణాదికారి పి.నటరాజరావు, వేదపండింతులు మహేష్‌కుమార్‌శర్మ, సోమశేఖరశర్మ, రవికుమార్‌శర్మ, వేంకటేశ్వరశర్మ, ఈ పట్టువస్త్రములను సమర్పించడం జరిగింది. అదే విధంగా ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు అనసూయ, సుబ్బారావు, పద్మజ్యోతి, వెంకటేశ్వ రరావు, శ్రీనివాస రావు కూడా ఈ పట్ట వస్త్రాల సమర్పణలో పాల్గొన్నారు. కాగా ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అదికారులు, అర్చకస్వాములు, వేదపండింతులు, ద్వారకా తిరుమల దేవస్థానం అధికారులకు, అర్చకస్వాములకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి వేదపండితులు వేధశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి వారికి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## సూపర్ సిక్స్ పథకాలను
## ప్రతి ఇంటికి చేరాలి-మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు మార్చి 2 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు పట్టణం, ఎమ్మిగనూరు మండలంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు అలాగే ఆయా మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార వైసీపీ పద్మవ్యూహాలను తలదన్నే విధంగా టీడీపీ-జనసేన ఉమ్మడి పార్టీలు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలని కోరారు. అలాగే వారికి శంఖారావం కార్యక్రమ కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగలూటి అన్నదానం గ్రూప్ సభ్యులకు
## టీషర్ట్స్ పంపిణీ - డీఎస్పీ వై.సీతరామయ్య

**ఎమ్మిగనూరు మార్చి 2 ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న నాగలూటి వీరభద్రస్వామి ఆలయం ప్రాంతంలో మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్ర చేసే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసే గ్రూప్ సభ్యులకు మేఘన స్పోర్ట్స్ వీరారెడ్డి ఆధ్వర్యంలో డీఎస్పీ వై.సీతారామయ్య, మల్లెల ఆల్ప్రెడ్ రాజు చేతులు మీదగా 50 టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన వీరారెడ్డిని, డీఎస్పీ వై.సీతారామయ్య అభినందించారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ సభ్యులు సాల్మన్‌రాజ్, సతీస్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు సామాజిక తనిఖీపై గ్రామసభ



**కొత్తపల్లి, మార్చి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గువ్వలగుంట్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయశాఖ ఏఓ కె.మహేష్ ఆధ్వర్యంలో ఈ పంట నమోదు సామాజిక తనిఖీపై గ్రామ సభ నిర్వహించారు. రబీ సీజన్లో పంటవేసిన ప్రతి రైతును ఈ పంట నమోదు చేసిఇ ఈకేవైసి పూర్తి చేయడం జరిగిందని అని చేయించిన రైతు జాబితా మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుందని, అందులో ఏమైన పొరపాటు ఉంటే రైతులు ఈ నె 5వ తేదీలోపు రాతపూర్వకంగా తెలియ చేయాలని, తుది జాబితా తయారు అయిన వెంటనే మీకు సెల్ మెసేజ్లు వస్తాయని ఆయన తెలిపారు. అటువంటి రైతుల వివరాలు సరిచేసి ఏడవ తేదీలోపు తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని, ఏడవ తేదీ అనంతరం ఎటువంటి మార్పులు చేర్పులు చేయడానికి వీలుకాదని ఏఓ తెలిపారు. రైతులు పంట నమోదు చేయించుకోవడం వలన ప్రభుత్వం ద్వారా అంధించే ఇన్‌పుట్ సబ్సిడీ, భీమా, సున్నవడ్డీ, పంట ఋణాలు,ప్రభుత్వ మద్దతు ధర వంటి పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. యం.పి.డి.ఓ. జవహర్‌బాబు, వి.ఆర్.ఓ.లు, పి.ఎస్.లు, విఏఏలు

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎలాంటి ప్రకటనలు ఇవ్వకపోయినా కర్నూలు జిల్లాలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేట్‌పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పోస్టర్లు, బ్యానర్లు వాట్సాప్ గ్రూప్‌ల్లో పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో డిఈఓ శామ్యూల్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం పూర్తికాకముందే కర్నూలు జిల్లాలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలైన నారాయణ, శ్రీ చైతన్య బాష్యం, ఢిల్లీ పబ్లిక్ ఎడిపై పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జిల్లా వ్యాప్తంగా పోస్టర్లు, బ్యానర్ల ద్వారా మా పాఠశాలల్లో అడ్మిషన్లు మొదలయ్యాయి మీ పిల్లలను మా పాఠశాలల్లో ఇప్పుడు అడ్మిషన్లు చేసుకుంటే ఫీజుల్లో మినహాయింపు ఉంటుందని విద్యార్థుల తల్లిద ండ్రులను మభ్యపెట్టి ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తు అడ్మిషన్లు చేస్తున అలాంటి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు అమర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయండి




**ఆళ్లగడ్డ, మార్చి 2, ప్రభాతవార్తః** పిల్లల నిండుజీవితానికి పోలియో చుక్కలు వేయించి పోలియోను నిర్మూలించడానికి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.జి జె నరసింహ, ఎంపీహెచ్ఈఓ వి దస్తగిరిరెడ్డి తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ యూపిహెచ్‌సి నుండి ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరంగా విజయం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణ పరిధిలో సుమారు 5703 మంది చిన్న పిల్లలకు పోలియో వేయనున్నామన్నారు. ఇందుకోసం పట్టణ పరిధిలో 31 బూత్‌లలో మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. 0 వయసు నుండి 5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు తెలిపారు. ఈర్యాలీలో సూపర్‌వైజర్ కెవస్ ప్రసన్న, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ కేసుల ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి



**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్తః** 2022 ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో నంద్యాల జిల్లా అంకిరెడ్డి పల్లె మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మాల్ ప్రాక్టీస్ కింద బుక్ అయి ప్రస్తుతం కర్నూలు జిల్లా హోలగుంద, చిప్పగిరి, హలహర్వి, కోసిగి తదితర మండలాల్లో పనిచేయుచున్న 11 మంది ఉపాధ్యాయులను గత సంవత్సరం బైండోవర్ కేసుల నుండి మినహాయింపు ఇచ్చినప్పటికి 2024 పబ్లిక్ పరీక్షల్లో డ్యూటి వేయనప్పటికి బైండ్ ఓవర్ కావాలని వేధిస్తు భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీస్‌శాఖ వారితో మాట్లాడి బైండ్ ఓవర్ కేసుల ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు కలిసి జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్‌ను కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డిఈఓ పోలీస్‌శాఖ వారితో మాట్లాడతానని హామి ఇచ్చారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



**వెలుగోడు, మార్చి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేల్పనూరు,రేగడగూడూరు, అబ్దుల్లాపురం, గుంతకందాల గ్రామాలలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.పి.జహీర్ వలి మాట్లాడుతు పి.హెచ్.సి. పరిధిలో 1978 జీరో నుండి 5 ఏళ్ళ పిల్లలు కలిగి ఉన్నవారు పోలీయో చుక్కలు వేయించుకోవడానికి ఎనిమిది కేంద్రాలు, ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు. సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు,పాఠశాలల పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి



**నందికొట్కూరు, మార్చి 2,ప్రభాతవార్త:** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.యస్.జ గన్‌మోహన్‌రెడ్డి అని నందికొ ట్కూరు నియోజకవర్గం సమన్వ కర్త డా.సుధీర్‌దారా, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం స్తానిక జైకిసాన్ పార్కులో నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా జగనన్న ఇళ్ళ లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు జగనన్న కాలనీ ఏర్పాటు చేసి 2015 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడమే కాక 1నుండి8వ వార్డు సచివాలయాల పరిధిలో 682 మందికి రిజిస్ట్రేషన్ చేసి వారికి సర్వహక్కులు కల్పించి పత్రాలు అందజేసిన ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాయకత్వంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనుల చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి,డిప్యూటి తహసిల్దార్ సోమేశ్వరీదేవి, కౌన్సిలర్లు కాటెపోగు చిన్నరాజు, అబ్దుల్ హామీద్, అబ్దుల్‌రవూఫ్,షేక్ నాయబ్, అల్లూరి క్రిష్ణ, చెరుకు సురేష్, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది



**కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్తః** నిజాయితీపరుడు, అభివృద్ది చేసే వారికి యువత ఓటు వేయాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. సమర్థులైన నిజాయితీపరులను ప్రజాప్రతినిధులుగా ఎను నుకున్నప్పుడు ప్రజాస్వామ్యం పరుడ విల్లుతుందని నగరూరు రాఘవేంద్ర తెలిపారు. నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో యువత మేల్కో...ఓటు విలువ తెలుసుకో అంటూ కరపత్రాలను బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు ప్రారంభించారు. ఈసందర భంగా నగరూరు మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో యువతీ యువకులు ఓటు హక్కు వినియోగించుకోవాలని దేశాభివృద్ధికి పాటుపడే నిజాయితీపరులకు పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటియాదవ్, అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, శ్రీనివాసులు, బాలకృష్ణలు పాల్గొన్నారు.

## సుబ్బారెడ్డి బహిరంగసభకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

**బేతంచెర్ల, మార్చి2,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన డోన్‌లో శనివారం జరిగిన సుబ్బారెడ్డి బహిరంగ సభకు టీడీపీలోని సుబ్బారెడ్డి వర్గీయులు భారీగా తరలివెళ్లారు.గత రెండున్నర సంవత్సరాలుగా టీడీపీ ఇన్‌చార్జ్‌గా కొనసాగిన సుబ్బారెడ్డి గ్రామ గ్రామనా తనకంటూ వర్గాన్ని ఏర్పరుచుకోవడం జరిగింది.ఇందులో భాగంగా ఇటీవల డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేరును ప్రకటించడం వారు శుక్రవారం బహిరంగ సభను ఏర్పాటుచేసి కారా ్యలయాని న ప్రారంభోత్సవం నిర్వహించడంతో సుబ్బారెడ్డి సైతం బహిరంగ సభను నిర్వహించేందుకు పిలుపునిచ్చారు.దీంతో సుబ్బారెడ్డి వెంట నడిచిన నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివెళ్లడం జరిగింది.టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,బీసీసెల్ పట్టణ అధ్యక్షులు లోకేష్ గౌడ్,ఆవుల రామకృష్ణ,పలువురు నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లడం జరిగింది.

## కరాటే క్రీడా ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది



**నంద్యాల విద్య, మార్చి 2, ప్రభాతవార్తః** చిన్నతనం నుంచే చదువుతో పాటు కరాటే క్రీడ మూలంగా వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని కరాటే సంఘం అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్రశాఖ మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. శనివారం వివేకానంద ఆడిటోరియంలో దీత్‌కునేడో కరాటే అసోసియేషన్ అధ్వర్యంలో క్రీడాకారుల కు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కరాటే వంటి మార్షల్ హార్స్ క్రీడ వల్ల యువతల్లో ఆత్మస్థైర్యంతో పాటు శారీరదారుఢ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడుతాయని తద్వారా చదువులో కూడ చక్కగా రాణిస్తారని పేర్కొన్నారు. ఈసందర భంగా 6 బ్లాక్, ఒక అరెంజ్, 15 బ్లూ, 22 గ్రీన్, 80 ఎల్లో బెల్ట్‌లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదరి శ సోమేసుల నాగరాజు, కరాటే మస్టార్‌లు బాలకృష్ణ, లాల్ తరుణ్, ఉదయ్ సాయి కృష్ణ, నాగేంద్ర, భరత్, నరేంద్రతో పాటు అనేక మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి భరించలేక ఫ్యాన్‌కు ఉరి వేసుకుని యువకుడు మృతి



**దేవనకొండ, మార్చి 2,ప్రభాతవార్త :** టిబి వ్యాధి మరియు శ్వాస పీల్చుకోవడం కష్టంగా ఉండడంతో భరించలేక యువకుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. ఆ గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేష్ కుమారుడు కమ్మరి పవన్ కుమార్(21)అనే యువకుడు గత కొన్ని రోజుల నుండి టిబి వ్యాధి మరియు శ్వాస సంబంధిత వ్యాధిలో ఇబ్బంది పడుతుండేవాడు. పలుమార్లు చూపించినా ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశ్యంతో ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు ఆచార్య ఎన్‌జి రంగ అగ్రికల్చర్ యూనివర్సిటీలో డిప్లమో పూర్తి చేసి ప్రస్తుతం ఓపెన్ డిగ్రీ చేస్తున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

## పశ్చిమ ప్రాంతంలో వలసలు అరికట్టాలి..



**ఆదోని రూరల్,మార్చి 2,ప్రభాతవార్త :** కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్‌లో వలసలు అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న,మండల కార్యదర్శి డి రామాంజనేయులు అన్నారు. శనివారం ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ వలసలు అరికట్టాలని,ఉపాధి హామీ పథకం పనిదినాలు 200రోజులకు పెంచాలన్నారు. పనులు చేసి 3నెలలు దాటుతున్నా వేతనాలు చెల్లించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ఏడాది ఏర్పడిన కరువు పరిస్థితుల వలన అదనంగా రావాల్సిన పనిదినాలు 50రోజులు నేటికీ రాలేదన్నారు. కనీస వేతనం రూ.400ల నుండి రూ.500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదోని పశ్చిమ ప్రాంతంలో కూలీలకు జరుగుతున్న అన్యాయంపై మార్చి 5న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని తెలిపారు. ఈ ధర్నాకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ హాజరవుతారన్నారు. కూలీలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మా భూములు మాకు ఇప్పించండి

### కలెక్టరేట్ ముందు పాలకుర్తి రైతుల ధర్నా

**కర్నూలు, మార్చి 2, ప్రభాతవార్త :** తమ పొలాల కొలతలు మార్చి ఇతరులకు అప్పగించి అన్యాకాంతం కావడానికి రెవెన్యూ అధికారులు సహకరించాలని పాలకుర్తి రైతులు చెబుతున్నారు. ఆ మేరకు వారు శనివారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామ పంచాయతీలో ఉన్న సర్వేనెంబర్ 475, 477, 478ల లోని భూమి కొలతలు మార్చారన్నారు. ఆ స్థలాలను కోడుమూరు తాసిల్దార్ తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమ పొలాలను సబ్ డివిజన్ చేశారని, వాటి విస్తీర్ణం తగ్గించి కృష్ణమూర్తి అనే రైతుకు చెందిన పొలాల్లో కలిపారని అన్నారు. అయితే కృష్ణమూర్తి ఆ స్థలాలను వేరొకరికి అమ్మేరని తెలిపారు. ఈ విషయంలో తమ పొలాలను తమకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

## ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే సిఎం జగన్ లక్ష్యం



**ఆదోని, మార్చి 2,ప్రభాతవార్త :** ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ అన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం 241మంది లబ్దిదారులకు జగనన్న లేఔట్ రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ సామాన్యుడికి ఇలాగే మంచి జరగాలంటే వైసిపి మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందరికి సమానంగా అమలు జరగాలంటే వైసిపి అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి సిఎం కావాలన్నారు. జగనన్న చేసిన మంచిని జనంలోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. 175/175అసెంబ్లీ,25/25పార్లమెంట్ సీట్లు గెలవాలనే సంకల్పంతో ప్రజల్లోకి వెళ్లి పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రజలు,నాయకులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గ్రావెల్ వేయించిన వైసిపి నేతలు



**పెద్దకడుబూరు, మార్చి 2,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు నుండి ఆదోనికి వెళ్లే రహదారి వెంబడ గుంతలకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో పెద్దకడుబూరు మండల వైసిపి నేతలు పురుషోత్తంరెడ్డి,రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రరెడ్డిలు సొంత నిధులతో గ్రావెల్ వేయించి గుంతలు పూడ్చారు. బైచిగేరి ఉండి పెద్దకడూబురు వరకు డబల్ రోడ్డు ప్రభుత్వం మంజూరు చేసిందని అందుకు సంబంధించిన నిధులు కూడా వచ్చాయని అయితే టెండర్‌లో మార్పులు,చేర్పులు చేయాల్సి ఉన్నందున కొంత ఆలస్యం జరిగిందన్నారు. ఇప్పటికే పలుమార్లు రోడ్డు టెండర్ వేసిన కాంట్రాక్టర్లను సంప్రదించడం జరిగిందని కొంత ఆలస్యం జరుగుతుందని చెప్పడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు వైసిపి నేతలు పెద్దకడుబూరు నుండి కపటి వరకు గ్రావెల్ వేయించి రోడ్డుకు మరమత్తులు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రశేఖర్ ఆచారి,జాము మూకయ్య,శ్రీరాములు,నవీన్‌రెడ్డి, ముక్కరన్న,అర్లప్ప,దస్తగిరి తదితరులున్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో సైనిక్ సంబరాలు



**పెద్దకడుబూరు, మార్చి 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక రెయిన్‌బో పాఠశాల నందు శనివారం పాఠశాల కరస్పాండెంట్ గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ సంబరాల్లో భాగంగా విజ్ఞానశాస్త్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పలు తరగతుల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వాటి నమూనాల గురించి సందర్శకులకు అర్థమయ్యే విధంగా పాఠశాల సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా గోవింద్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని విద్యార్థులచే బొమ్మలు తయారు చేయించి ప్రదర్శించడం ద్వారా వారిలో ప్రేరణ కలిగిస్తుందని వాటి గుర్తించి లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేంద్రం నిబంధనలతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం..

**ఆదోని రూరల్, మార్చి 2,ప్రభాతవార్త :** చిన్నారులు 1వ తరగతిలో చేరాలంటే 6సం॥ల వయసు ఉండాలని కేంద్రం తీసుకొచ్చిన నిబంధనలతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోయాయని ఎస్‌టియు రాష్ట్ర సహ అధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్పలు అన్నారు. శనివారం ఆదోని మండల కార్యవర్గ సమావేశం స్థానిక ఎస్‌టియు భవనం నందు జరిగింది. ఈ సమావేశానికి ఎస్‌టియు మండల అధ్యక్షుడు సి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఆదేశాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉవ్విళ్లూరుతోందన్నారు. నూతన విద్యావిధానంలో వచ్చిన 117జీఓ మరియు 172మెమోలతో ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ మరుగున పడి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు. ఎస్‌టియు జిల్లా అదనపు కార్యదర్శి ఎంసి సుంకన్న మాట్లాడుతూ ప్రస్తుతం నాలుగేళ్లకే తల్లిదండ్రులు నర్సరీ,ఎల్‌కెజీ,యుకెజి పేరుతో ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారని కేంద్రం తీసుకొచ్చిన 6ఏళ్ల వయసు నిబంధన పేద విద్యార్థులకు శాపంగా మారుతోందన్నారు. ఈ సమావేశంలో ఎస్‌టియు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు,మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్‌బాబు,మండల గౌరవ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి,మండల ఆర్థిక కార్యదర్శి షేక్షావలి,ఎస్‌టియు సీనియర్ నాయకుడు సత్యన్న,వెంకటేష్,నాగభూషణం,రామాంజనేయులు,బాలాజీ నాయక్,పవన్ కళ్యాణ్,కోటేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు

### :- ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి



**ఆలూరు, మార్చి 2,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆలూరు వైసిపి ఇంచార్ జ విరుపాక్షి అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలంలోని కొక్కరచేడు, బేవినహాలు,శ్రీధరహాలు,మల్లికార్జున పల్లె గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లోని వైకాపా నాయకులు,కార్యకర్తలు ఇంచార్జ్ విరుపాక్షికి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర సంక్షేమ పథకాలు అర్హతే ప్రమాణికంగా ప్రతి నిరుపేద కుటుంబానికి అందిస్తున్నారన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకం ప్రవేశపెట్టి పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న సిఎం జగన్‌ను మీ ఇంటి బిడ్డగా భావించి మీ ఆశీస్సులు తనకు అందించాలని కోరారు. రాబోయే రోజులు చాలా కీలకమని ప్రతి మండలం,గ్రామ సచివాలయంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం..అనే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మండల పచ్చరపల్లి రామిరెడ్డి,కోకన్వీనర్ మల్లికార్జున,ఎంపిపి,వైస్ ఎంపిపి,నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ అరంగ్రేటం చేయనున్న పురుషోత్తంరెడ్డి తనయుడు..?

**పెద్దకడుబూరు రూరల్, మార్చి 2,ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి తన కుమారుడు సాయికిరణ్‌రెడ్డిని రాజకీయ రంగంలోకి దింపుతున్నారనే చర్చలు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి. తండ్రికి తగ్గ తనయుడిగా సాయికిరణ్‌రెడ్డి ఈ మధ్య 2నెలల నుంచి పార్టీ నాయకుల వివాహాలకి,పార్టీ కార్యక్రమాలకు,భాదితులను పరామర్శిచడం వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సాయికిరణ్‌రెడ్డి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఆదోని భీమా ఇన్‌స్టిట్యూట్ కాలేజీ)నందు చదివారు ఈ మధ్యకాలంలో వారి అమ్మ అనారోగ్యంతో మరణించడంతో తండ్రికి సహాయం చేస్తూ ఎమ్మిగనూరులో ఫైనాన్స్ మరియు బైక్ షోరూం వంటి వ్యాపార రంగం చేస్తూ ఉండేవాడు అయితే 2019ఎన్నికల్లో పెద్దకడుబూరు మండలంలో 10వేల మెజార్టీ రావడంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలవడం జరిగింది. అప్పటి నుండి పెద్దకడుబూరు మండల భాధ్యతలు పురుషోత్తంరెడ్డికి అప్పజెప్పడం జరిగింది. 2024ఎన్నికల్లో టిడిపి-జనసేన పొత్తు ఉండడంతో ఈసారి కచ్చితంగా తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మండలంలోని తెదేపా-జనసేన నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. అయితే పెద్దకడుబూరు మండలంలో వైసిపిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అందుకు యువ సైనికులకు నాయకుడిగా సాయికిరణ్‌రెడ్డిని రాజకీయ రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. 2024ఎన్నికల్లో 20వేల ఓట్ల మెజార్టీని గిఫ్ట్‌గా ఇస్తామని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి తెలియజేయడంతో పురుషోత్తంరెడ్డి తనయుడు సాయికిరణ్‌రెడ్డి కూడా మండలంలో చురుకుగా పనులు మొదలు పెట్టడం జరిగింది. ఏదేమైనప్పటికీ సాయికిరణ్‌రెడ్డికిఇ మండల భాధ్యతలు అప్పగిస్తారా..లేకపోతే ఇప్పుడున్న రెడ్లకు మాత్రమే మండల భాధ్యతలు అప్పగిస్తారా అనేది వేచిచూడాల్సిందే..

## ఎం.తాండలో పోలీసుల కార్డన్‌సర్చ్

### :-100 లీ.బెల్లంఊట ధ్వంసం:-5 లీ.నాటుసారా స్వాధీనం



**ఎం.తాండ(మంత్రాలయం), మార్చి 2,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.తాండ గ్రామంలో మాధవరం,మంత్రాలయం ఎస్ఐలు కృష్ణమూర్తి,గోపినాథ్ ఆధ్వర్యంలో కార్డన్‌సర్చ్ నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతి స్థలాన్ని తనిఖీ చేశారు.గంజాయి, నాటుసారా,గుట్కా తదితర మత్తు పదార్థాలు ఉన్నాయా లేదా పరిశీలన చేశారు.గ్రామ శివార్లలో సుమారు 100 లీ.బెల్లంఊటను ధ్వంసం చేశారు.గ్రామానికి చెందిన సుగాలి కాళమ్మ ఇంటిలో 5 లీ. నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.ఈ మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎవరైనా గ్రామంలో నాటుసారా విక్రయించినా,కొనుగోలు చేసినా,తయారుచేసినా వారిపై కఠిన చర్యలుతీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.వీరివెంట సిబ్బంది వీరేష్,వీరాంజినేయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహా శివపూజ

### :- అఘోర వేషాధారణలో శివస్వాములు
### :- పంచాక్షరి మంత్ర పఠనంతో మార్మోగిన గజ్జహళ్లి



**హొళగుంద, మార్చి 2,ప్రభాతవార్త :** ఓం నమ:శివాయ..ఇది మహా శివుడిని స్మరించే గొప్ప మంత్రం..సృష్టిలో ముఖ్యమైన దేవుళ్లైన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులలో ఒకడైన అత్యంత శక్తివంతమైన దేవుడు మహా శివుడు. మహా శివరాత్రిని పురస్కరించుకుని శనివారం శ్రీ పోతులింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శివపార్వతుల మహా శివపూజ నిర్వహించి గ్రామంలో ఉన్న భక్తులకు శ్రీశైలం పాదయాత్ర వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని శివస్వాములు ఏర్పాటు చేశారు. సాయంత్రం లింగ స్వరూపుడైన శివుణ్ణి ఊరేగించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో ఊరేగింపులో భస్మం చల్లుకుంటూ నృత్యం చేస్తూ శివమాలదారులు ఊరేగించారు. ఈ సందర్భంగా శివదీక్ష స్వాములు ఆధ్వర్యంలో శివలింగ స్వరూపాన్ని వాహనంలో ఒకరిపై ఒకరు భస్మం అఘోర వేషాధారణలో శివనామస్మరణాన్ని జపించారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**కొలిమిగుండ్ల, మార్చి2,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెల్లడించారు.మార్చి 3వ తేది నుండి అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఏప్రిల్ 21వ తేదిన ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.ఓసీ,బీసీ విద్యార్థులు 1-9-2012 నుండి 31-8-2014 మధ్య జన్మించి ఉండాలని,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 1-9-2010 నుండి 31-8-2014 మధ్య కాలంలో జన్మించిన వారే అర్హులవుతారని వెల్లడించారు.2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ప్రవేశ పరీక్ష,ఆన్‌లైన్ దరఖాస్తుకు ఓసీ,బీసీ విద్యార్థులు రూ.150లు,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.75లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.మార్చి 3 నుండి మార్చి 31వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు

# ఎంఎస్ ఎంఈ సర్వే రిపోర్టుకు సహరికించండి-కలెక్టరు



**నంద్యాల, మార్చి 2ప్రబాతవారత ప్రతినిధి :** ప్రపంచ బ్యాంకు సహాకారముతో కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ చేస్తున్న ఏకీకృత పోర్టల్ సర్వేకు ఈనెల 20 వరకు సహకరించాలని జిల్లా కలెక్టరు శ్రీనివాసులు చెప్పారు. శనివారము తన ఛాంబరులో ఎంఎస్ఎఈ సర్వే పోస్టల్స్ను కలెక్టరు అవిస్కరించారు. ఈసందర్బమగూ ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ ర్వే ద్వారా తయారి సేవ మరియు వాణిజ్యరంగలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ ఫామ్ లోకి తీసుకుని వచ్చి అనుసందించడము ద్వారా పోర్టల్ అనుసందించడము ద్వారా ఎంఎస్ఎంఈ డేటా బేస్ ను అబివృద్ధి చేయడము జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీస్ సిక్రేటక్రెటీస్ చేపట్టే ఎంఎస్ఎంఈల సర్వేకు సహకరించాలన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని అ్కన డేటా బేస్ లను అబివృది చేయడాముతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహణ కల్పించడానికి సులువుగా ఉంటుందని చెప్పారు. రానున్న నాలుగేళ్లల్లో సూక్ష్మ చిన్న, మద్య తరమా పరిశ్రమల సంఖ్యను రెట్టింపు చేయడముతో పాటు వ్యాపారాన్నిరెట్టింపు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైజింగ అండ్ యాక్స లరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్పాటర్మెన్స్(ర్యాంపు) పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో బాగంగా రాష్ట్ర ంలోఉన్న ఎంఎస్ఎంఈ ల వివరాలను సేకరించడానికి ప్రత్యేక సర్వే ను నిర్వహిస్తుందని చెప్పారు. పరిశ్రమలు శాఖ, ఎంఎస్ఎంఈ దెవలప్మెంటు కార్పరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సర్వే ద్వారా డేటాను సేకరించి ఎపి ఎంఎస్ఎంఈ వన పోర్టల్ ను అనుసందానము చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 20 తేది వరకు ఈ సర్వే నిర్వహించడము జరుగు తుందన్నారు. ఈ సర్వే ద్వారా ఉద్యమ్ పోర్టల్ సమోదు కాని ఎంఎస్ఎంఈలను గుర్తించి వారికి అవగాహణ కల్పించే విదముగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలనా ్నరు. దీని ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఎంఎస్ఎంఈ లకు అందించే పథకాలు బ్యాంకు రుణాలు సులభంగా పొందడము అలస్యమైన చెల్లింపులను డిలెయ్డ్పేమెంట్ సమాదాన పోర్టల్ అనుసందానం చేయడము వంటి ప్రయోజనాలు లబిస్తాయన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ర్యాంప్ కార్యక్రమంలో అందరేఊ బాగస్వాములుకావాలని కలెక్టరు కోరారు. ఈకార ్యక్రమంలో పరిశ్రమల శాఖ జిలా మేనేజరు శ్రీనివాస్యాదవ్, పరిశ్రమల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం..!

### - పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, మార్చి 2,ప్రభాతవార్త :** సిఎం జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం అందుతూ ప్రతి ముఖంలో ఆనందం వెల్లివిరుస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెండేకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం,సచివాలయ భవనాల ప్రారంభోత్స వాన్ని ఆ గ్రామ వైసిపి నాయకులు అట్లా బసిరెడ్డి,గోపాల్రెడ్డి, సర్పంచ్ లీలావతి,ఎంపిటిసి పెద్ద రంగన్న,సచివాలయ కన్వీనర్ రంగన్న, దివాకర్రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వారు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని గడప, అభివృద్ధి జరగని ప్రాంతం లేదన్నారు. అర్హతే ప్రమాణికంగా వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని కొనియాడారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే తప్ప అందేవి కావన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమమే ధ్యేయంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తాము ముందుకు కొనసాగుతున్నామన్నారు. ఈ సంక్షేమ పాలన ఇలానే రాష్ట్రంలో కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చెయ్యాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,నాగభూషణం రెడ్డి,తుగ్గలి మోహన్రెడ్డి,శేఖర్రెడ్డి,రాంకొండ సుధాకర్రెడ్డి,గుంత రఘు,చంద్ర శేఖర్రెడ్డి, మారెళ్ల సుధాకర్రెడ్డి,లింగన్న,రమేష్ ,ముక్కెళ్ల వెంకటేష్,లక్ష్మణ స్వామి,గోవర్ధన్ రెడ్డి,చిరంజీవితో పాటు ఆయా శాఖల అధికారులు,ఆయా గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖుల ఇళ్ళకు వెళ్లిన కోట్ల సూర్య

### డోన్లో ప్రచారాన్ని మొదలుపెట్టిన కోట్ల సూర్య



**డోన్, మార్చి 2, ప్రభాతవార్త :** డోన్ టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం నిన్నటిరోజ్ గ్రాండ్ వెల్కం లభించగా ఈరోజు మాజీ కేంద్రమంత్రి, డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి తన ప్రచారాన్ని కొందరి ప్రముఖుల ఇళ్ళకువెళ్లి మద్దతు కోరుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. మొదట పట్టణంలోని మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోట్రికె గాయిత్రి, కౌన్సిలర్ కోట్రికె ఫణిరాజ్ ఇంటికి వెళ్లి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అనంతరం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టిఇ కేశన్నగౌడ్తోపాటు మాజీ క్రిష్ణగిరి మండల ఎంపిపి కెయి జయన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త ఐపి రామయ్య తదితరులు ఇళ్ళకు వెళ్లి కోట్ల సూర్య పలు విషయాలపై చర్చించారు. అనంతరం వైకాపాకు చెందిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోట్రికె ఫణిరాజ్, పార్టీ నాయకులు ఆర్యి రాజవర్ధన్ ఇళ్ళతోపాటు టిడిపి లీగల్సెల్ నియోజకవర్గ కన్వీనర్ న్యాయవాది శ్రీనివాసభట్, విజయభట్, కేశవభట్టు ఇళ్ళతోపాటు సుదీష్రాజ్ తదితరుల ఇళ్ళకు వెళ్లి తనకు మద్దతు పలకి ఆశీర్వదించాల్సిందిగా అభ్యర్థించారు. కార్యక్రమంలో కోట్ల సూర్యవెంట బిసి సెల్ రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి వై నాగేశ్వరరావు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ లక్కసాగరం లక్ష్మిరెడ్డి, పార్టీ నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వలసల రామక్రిష్ణ, కోట్రికె ఫణిరాజ్, నాయకులు వెంకటనాయునిపల్లి శ్రీను, రామసుబ్బయ్య, భూమా నాగన్న, దర్మారం సంజీవ, కర్నూలు న్యాయవాది నల్లమేకలపల్లి భాస్కర్రెడ్డి, అడ్వకేట్ బాస్కర్నాయుడు. గువ్వలకుంట్ల లక్ష్మన్న, డిష్ రఫి, కొత్తపల్లి రంజిత్, కన్నపుకుంట గోవిందరెడ్డి, పెద్దయ్య, భూమా నాగన్న, కిరణ్యాదవ్, కొండపేట రంగ తదితరులు ఉన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు..

### :- ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించండి

### :- ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి



**ఆలూరు,మార్చి 2,ప్రభాతవార్త :** ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండల పరిధిలోని చింతకుంట గ్రామం నందు పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్చి 3వ తేదీ నుండి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమవుతుందని 3రోజుల పాటు స్పెషల్ డ్రైవ్లు కొనసాగుతాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,అంగన్వాడీ సెంటర్లు,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఐదేళ్లలోపు పిల్లలందరి నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య,ఎంపిపి పరుశురామ్,వైస్ ఎంపిపి నాగేష్,మండల కన్వీనర్ పచ్చరపల్లి రామిరెడ్డి,కోకన్వీనర్ మల్లికార్జున,జేసిఎస్ మండల కన్వీనర్ రంజిత్ కుమార్,చింతకుంట సర్పంచ్ సద్దాం,మాజీ ఎంపిపి బసప్ప, రమేష్,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు యశోదమ్మ,సొసైటీ చైర్మన్ అర్ధగేరి శ్రీనివాసులు,గంగాధర్గౌడ్,తిప్పారెడ్డి,వైద్యాధికారులు రాజమ్మ,ఏఎన్ఎం మేరీ, సుజాత,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో 1,395 మంది విద్యార్థులు గైర్హాజరు

### -పరీక్షల్లో అవకతవకలు సహించేది లేదు



**నంద్యాల విద్య, మార్చి 2, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో శనివారం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థుల్లో 1,395 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు కర్నూలు ఆర్ఐఓ ఎస్ఎస్వీ గురువయ్యశెట్టి, నంద్యాల డివిఈఓ సునీతలు తెలిపారు. జిల్లాలో పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డిలు అకస్మికంగా తనిఖీలు చేశారు. పట్టణంలోని నలంద, ఎస్వైవి జూనియర్ కళాశాలల్లో పరీక్షలు రాసేవిధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, వైద్యశిబిరాలు, విద్యుత్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించారు. పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం కూడ గమనించారు. రెండవ సంవత్సరం పరీక్షలకు సంబంధించి కర్నూలు జిల్లాలో 20,410 పరీక్షలకు ధరఖాస్తు చేసుకోగా 19,648 మంది హాజరయ్యారు.762 మంది గైర్హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 11,138 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 10,505 హాజరయ్యారు 633 మంది గైర్హాజరయ్యారు. మాల్ప్రాక్టిస్ కేసులు ఏమిలేకపోవడం విశేషం.సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్స్క్వాడ్ బృందాలు కూడ అకస్మికంగా తనిఖీలు చేపట్టారు.

# ప్లాట్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన ఎంఎల్ఏ



**మంత్రాలయం,మార్చి 2,ప్రభాతవార్త:**మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఉన్న లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్ పత్రాలను ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి శనివారం పంపిణీ చేశారు.సుమారు 48 మంది లబ్దిదారులకు ఈ పత్రాలను పంపిణీ చేసినట్లు ఎంఎల్ఏ తెలిపారు.ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు ఉచితంగా ఇళ్ళను నిర్మిస్తున్నట్లు తెలియజేశారు.ఈ పత్రాలు పంపిణీ చేయడంతో లబ్దిదారులకు ప్లాట్లపై సంపూర్ణ హక్కులు ప్రభుత్వం కల్పించిందన్నారు. విఆర్ఓ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# భగ.. భగ.. మండుతున్న నల్లమల అడవి..!



**ఆత్మకూరు మార్చి2,ప్రభాతవార్త:** నల్లమల అందాలలో ఎన్నో చూడదగ్గ వింతలు, విశేషాలు ఉన్నాయి. మరో వైపు వన్యప్రానులు కాపాడుకునే విదంగా అటవీహక్కు చట్టాలను కఠినంతరంగా అమలు చేస్తూ అటవీశాఖ అధికారులు విధి నిర్వహాణలో చేస్తున్న నిర్లక్ష్యానికి ఏకంగా కారు చిచ్చుల నల్లమల అడవి భగ భగ మంటలతో వాహనదారులను ప్రయాణికులను భయందోళనకు గురి చేస్తుంది. అగ్ని ప్రమాదాలు నివారించడం కోసం ప్రతి సంవత్సరం అటవీశాఖ అధికారులు జనవరి నెల నుంచి మేనెల చివరి వరకు అగ్నిమాపక సిబ్బందిని ప్రత్యేకించి విధులోకి తీసుకోని అడవిలో ఎక్కడా అగ్ని ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్లే విదంగా అగ్నిమాపక సిబ్బంది వెళ్లాల్సి ఉంది. శనివారం మండుటెండలో కర్నూలు - గుంటూరు జాతీయ రహాదారిపై మొదటి ఘాట్ రోడ్డులో ప్రయాణికులను వాహనదారులను భయపెట్టే విదంగా రోడ్డు మీద అడవి మండుకుంటా పోతుంది. ఈ అగ్ని ప్రమాదంలో వన్యప్రానుల జాతి అంతరించి పోయే విదంగా మరో విశేషం. ఉందని చెప్పవచ్చు. ఒకసారి అ ప్రాంతంలో అగ్ని ప్రమాదం అడవిలో జరిగితే దాదాపు 15 సంవత్సరాల వరకు పచ్చి గడ్డి మొలచే అవకాశం ఉండదని అటవీశాక అధికారుల గణంకాలు చెపుతున్నట్లు సమాచారం. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుంది. అయితే ఆ నిధులు కేవలం 5నెలలు మాత్రమే అగ్నిమాపక సిబ్బందికి అటవీశాకలో ప్రొటెక్షన్ వాచ్చరులకు అందజేయాల్సి ఉంటుంది.ఏదిఏమైన్నప్పటికి నల్లమల అడవిలో అగ్ని ప్రమాదాలతో సర్వం కోల్పోతున్న వన్యప్రాని జాతిని కాపాడుకునేందుకు పర్యావరణ ప్రేమికులు వన్యప్రాణి ప్రేమికులు గ్రామీణ ప్రాంతాలలో అవగాహాన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉన్నప్పటికి కేవలం వేసవికాలం వచ్చిన్నప్పుడే అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం చేస్తూ అటవీశాఖ నిర్లక్ష్యానికి పెద్దఎత్తున్న నష్టం జరుగుతుందని అటవీశాఖ అరణ్య భవనం అంచనాలు వేసుకుంటున్నారు. అడవికి నిప్పు పర్యావరణంకు పెనుముప్పు అంటూ గొప్పలు చెబుకుంటు వెళ్తున్న అటవీశాఖ అధికారులు రోళ్ళపెంట ఘాట్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదానికి భాద్యులు ఎవరు తెలుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికి వందల ఎకరాల విస్తీరణంలో అగ్ని ప్రమాదం అడవి కాలిపోతున్న పట్టించుకునే నాదుదేకరవైయారని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు.

# నల్లమల అడవిలో మారుమ్రోగుతున్న శివనామస్వరం



**ఆత్మకూరు మార్చి2,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగను పురష్కరించుకునేందుకు రాష్ట్రంలో నలుమూలాల నుంచి కైలాస గిరిలో దేశంలోనే శైవక్షేత్రంలో ఎంతో ప్రసిది గాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా భక్తాదులు వందల సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నల్లమల అడవి మార్గంలో శివనామస్వరంతో మారు మ్రోగుతున్న శివభక్తుల గానాలతో ఉత్సహాంగా ముందుకు వెళ్తున్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న నాగులూటి చెంచు గూడెం నుంచి పాదయాత్రగా భక్తాదులు తరలి వెళ్తున్నారు. సుదురా ప్రాంతాల నుంచి భక్తాదులు తరలి రావడంతో నల్లమల అడవిలో జనలోకం అధికంగా ఉంది. పెద్దవీరభద్రాలయ సన్నిదిలో పాదయాత్రగా మల్లన్న స్వామి సన్నిదికి చేరేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటున్నారు. నాగులూటి వీరభద్రాలయం సమీపంలో మెట్ల మార్గం గుండా పెద్దఎత్తున్న పాదయాత్రగా వెళ్తున్నారు. నల్లమల సప్తశివాలయాలలో ఎంతో ప్రసద్ది గాంచిన ఆలయాలు భక్తాదులందరికి మొక్కులు తీర్చే దేవుడుగా భక్తాదులకు ఆశీర్వాదం అందిస్తున్నారు. పాదయాత్రగా అడవిలో చిన్నపిల్లలు, మహిళలు, శివస్వాములు, వేసవి కాలంలో అధిక ఎండలు ఉండడంతో ఆనారోగ్యాలకు ఇబ్బంది లేకుండా తలకు టోపి ధరించి, మరికొందరు భక్తులు గొడుగులతో పాదయాత్రను కొనసాగిస్తున్నారు. నడవలేని వృదా వయస్సులో ఉన్న మహిళలు, పురుషులు, వెదరు కర్ర సహాయంతో మెట్ల మార్గం గుండా వెళ్తున్నారు. భక్తాదులు దాదాపు నల్లమల అడవి మార్గంలో 12కిలో మీటర్లు నడవాల్సి ఉంది. అక్కడి నుంచి బీమానుకొలను, పెచ్చెర్వు, కైలసద్వారం, హటకేశ్వరం, శ్రీకరం, పలు ప్రాంతాలలో భక్తులు శ్రీశైలానికి పాదయాత్రగా చేరుకోనున్నారు. నల్లమల అడవి మార్గంలో ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ పరిధిలోని నాగులూటి రేంజ్లో కొందరు భక్తులు వాహానాలతో అక్కడికి చేరుకుంటున్నారు. అక్కడి నుంచి దాదాపు కొన్ని కిలో మీటరుల మేర నాగులూటి వీరభద్రాలయానికి చేరుకోనున్నారు. అక్కడా అన్నదాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు భక్తులకు స్నానాలు ఆచరించేందుకు కొనెరు బావి, మంచినీటి దాహర్తి తీర్చుకునేందుకు మరో కొనెరు ఉండడంతో భక్తులకు అన్ని మౌళిక సదుపాయలు కల్పించే విదంగా శ్రీశైలం దేవదాయశాక అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. శ్రీశైలం మల్లికార్జున బ్రహ్మారాంభిక దేవి ఆశీస్సుల కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లే విదంగా మహశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో రాష్ట్రంలో నలుమూలాల నుంచి పాదయాత్రగా వెళ్లే భక్తాదులు అడవి మార్గంలో తరలి వెళ్తున్నారు.



# నిరుద్యోగులకు 4 వేల ఉద్యోగాల నియామక పత్రాలు

### - డిగ్రీ కళాశాలల్లో మెగా జాబ్ మేళా



**నంద్యాల విద్య, మార్చి 2, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలోని నిరుద్యోగులకు 24 మల్టీనేషనల్ కంపెనీలు 4 వేల మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.శశికళా అధ్వర ్యంలో మెగా జాబ్మేళాను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు, నిరుదో ్యగ యువత ఈజాబ్ మేళాలో పాల్గొన్నారు. నిరుద్యోగ యువతకు జీవితకాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత భవిష్యత్తును తీర్చుదిద్దుకున్నారని పేర్కొన్నారు. ఈప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండు సంవత ్సరాల పాటు కరోనా మహామ్మారీతో నిరుద్యోగులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి మొక్కవోని ధైర్యంతో మూడు సంవత ్సరాల కాలంలో రాష్టానికి ఎనో ్నపరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్ర పురోగతికి బాటలు వేశారన్నారు. రాష్ట్రం వైపు మల్టీనేషనల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టెందుకు సుముఖత వ్యక్తం చేయడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో గురువయ్య, మహాబూబ్ బాషా, జెకెసి కో-ఆర్డినేటర్ పార్వతీ, ప్రతాపరెడ్డి, డిఎస్ఓఒ, ఎపిఎస్ఎస్ఓసి మెంబర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.5.16లక్షల ఆదాయం

**బేతంచెర్ల,మార్చి2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.5,16,820ల ఆదాయం చేకూరినట్లు ఈవో రామాంజనేయులు,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు.రెండు తెలుగు రా ్ష్టాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని వివిధ సేవా టిక్కెట్లు,విరాళాలు,బాడుగల రూపంలో ఈ మొత్తాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు.అలాగే డోన్ పట్టణానికి చెందిన కె.వెంకటసుబ్బయ్య భార్య జయప్రద స్వామివారికి 350గ్రాముల వెండి సమర్పించినట్లు వారు తెలిపారు.

# గంగను భువికి తీసుకువచ్చిన మహాముని శ్రీ భగీరథుడు

### - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

### - శ్రీ భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, మార్చి2,ప్రభాతవార్త:** సకల ప్రాణకోటి మనుగడకు ఆధారమైన గంగా నదిని తన అకుంటిత తపస్సుతో స్వర్గం నుండి భూమికి తెచ్చిన మహాముని శ్రీ భగీరథ మహర్షి అని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన రోడ్డు డివైండర్ నందు శనివారం బనగానపల్లె నియోజకవర్గ సగర సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డిలు ఆవిష్కరించారు. వారికి సగర సంఘం అధ్యక్షులు బుర్రా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సగర బంధువులు గజమాలతో,మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,కాటసాని తిరుపాల్రెడ్డిలు భగీరథ మహర్షికి పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుపుకునేలా జీవో చేయడం జరిగిందన్నారు. హిందు సాహిత్య ంలో ఈక్ష్వాకు రాజవంశానికి చెందిన గొప్పవడని ఆయన పేర్కొన్నారు. సగరులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా సహకారం అందిస్తామన్నారు. ఈ ప్రాంతంలో సగరులతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. సగరుల అభివృద్ధికి,సమస ్యల పరిష్కారానికి తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. సగరులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ సగర(ఉప్పర) సేవా సంఘం అధ్యక్షులు బుర్రా వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి ఉప్పరి సుబ్బారావు,జిల్లా ఉప్పర సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి సురేష్ కుమార్,బనగానపల్లె ఉప్పర సేవా సంఘం గౌరవాధ్యక్షులు పోలూరు వెంకటసుబ్బయ్య,చిందుకూరు సుబ్రహ్మణ్యం,చిందుకూరు గోపాల్,అవుకు శంకర్,డ్రైవర్ వెంకటరాముడు, ఉప్పరి దస్తగిరి,ఉప్పరి మనోహర్,అంగడి కృష్ణ,శ్రీరాములు,మజ్జారి మునయ్య,బలరాముడు,నీరుకట్టు దస్తగిరి,పెద్దమద్దిలేటి,గోవిందు,రామ మౌలాలి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,సగర సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు గడ్డ వైఎస్సాసీపీ అడ్డా

### -కొండారెడ్డి బురుజుపై వైఎస్సారసీపీ జెండా రెప రెపలాడిద్దాం

### -మాజీ ఎమ్మెల్యే ఎస్వీ దంపతులు



**కరూ ్నలు న్యూసిటి, మార్చి 2, ప్రభాతవార్తః** కర్నూలు గడ్డ వైయస్ఆర్సీపీ అడ్డా అని కొండారెడ్డి బురుజుపై వైయస్ఆర్సీపీ జెండాను రెప రెపలాడిద్దామని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు విజయ మనోహరిలు తెలిపారు. శనివారం తమ గృహంలో వైసీపీ ముఖ్య నాయకుల, ఎస్వీ కుటుంబ అభిమానుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సారధి వైయస్ జగన్మోహన్రెడ్డి అదేశాల మేరకు ప్రతిఒక్కరు పార్టీ అదేశాలను శిరసావహించాలని కర్నూలు నగరంలో ముచ్చటగా మూడోసారి వైయస్ఆర్సీపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి తమపై గొప్ప బాధ్యత పెట్టారని కర్నూలు నగరంలో వైసీపీ పార్టీ అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తానని తాను తెలియజేసినట్లు నాయకులకు తెలిపారు. ఇదే సందర్భంగా కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించబడ్డ ఇంతియాజ్ను ఆయన కార్యకర్తలకు పరిచయం చేశారు. ఎస్వీ విజయమనోహరి మాట్లాడుతూ 175 స్థానాల్లో జగన్ అన్ననే పోటీచేశాడనే విధంగా ప్రతి కార్యకర్త భావించాలని కోరారు. కార్యకర్తలు ఏవరు నిరుత్సాహపడవద్దని ఎస్వీ కుటుంబానికి కార్యకర్తలే బలమని వారికి ఇబ్బంది కలుగజేసే ఏ నిర్ణయాన్ని తాము తీసుకోమని తెలిపారు. ఇంతియాజ్ మాట్లాడుతూ జగనన్న తనను సమన్వయకర్తగా నియమించారని సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న ఎస్వీ మోహన్రెడ్డి సహకారం తనకు అవసరమని జగనన్న కూడ ఇదే విషయం తనకు చెప్పారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ఎస్వీ యూత్ సభ్యులు అందరు స్పందిస్తు మోహన్రెడ్డి నిర్ణయమే తమ నిర్ణయమని తామందరం ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో 33 వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేత



**కౌతాళంరూరల్, మార్చి02, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి రాయచూరుకు చెందిన భక్తులు గుజ్జర్ వివేక్, గుజ్జర్ భవానీ, గుజ్జర్ నారాయణరావు, గుజ్జర్ లక్ష్మిభాయిలు రూ.1,00,101 శనివారం విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి బాండు పేపర్, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ రాజగోపురం నిర్మాణానికి విరాళం అందించాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందజేసినట్లు చెప్పారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ముఖ్య అర్చకులు ఈరన్నస్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.